నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

మంగళవారం 17 అక్టోబర్ 2023
TUESDAY, OCTOBER 17, 2023 | RAJANNA SIRCILLA | 3

తెలంగాణ ఆత్మగౌరవ

## చిహ్నం.. బీఆర్ఎస్



సిరిసిల్లలో తెలంగాణ భవన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కేటీఆర్, పార్టీ జనరల్ సెక్రటరీ కేశవరావు, చిత్రంలో మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరి, జడ్పీ చైర్‌పర్సన్ అరుణ

- కార్యాలయాలు కార్యకర్తల అస్థిత్వాలు
- ఇక నుంచి తెలంగాణ భవన్‌లో సామాజిక కార్యక్రమాలు
- కేసీఆర్ బీమా.. పేరు పెట్టింది నేనే
- గ్రామాల్లో అభివృద్ధిని చాటాలి
- ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టాలి
- 45 రోజులు పనిచేయండి.. ఐదేండ్లు సేవ చేస్తాం
- రాష్ట్ర ఐటీ, మున్సిపల్, పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్
- సిరిసిల్లలో తెలంగాణ భవన్ ప్రారంభోత్సవం

తెలంగాణ ప్రజల అస్తిత్వానికి బీఆర్ఎస్ ప్రతీక అని, పార్టీ కార్యాలయాలు కార్యకర్తల ఆస్తి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, మున్సిపల్, పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. సోమవారం సిరిసిల్లలోని మొదటి బైపాస్ రోడ్డులో నిర్మించిన బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం (తెలంగాణ భవన్)ను పార్టీ సెక్రటరీ జనరల్ కే కేశవరావు, మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో మంత్రి ప్రసంగించారు. సిరిసిల్లలో అత్యాధునికంగా నిర్మించిన తెలంగాణ భవన్ ప్రారంభోత్సవం కావడం ఆనందంగా ఉందని, ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు, నాయకులకు అభినందనలు తెలిపారు.

**- సిరిసిల్ల/ సిరిసిల్లటౌన్/ తెలంగాణచౌక్, అక్టోబర్ 16**

8లో



### సిరిసిల్లను సిరులకు నిలయంగా మారుస్త

నిజానికి సిరిసిల్లలో అన్ని వనరులున్నాయి. వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉన్నది. అప్పర్‌మానేరు, మధ్యమానేరు, ప్రాణహిత-చేవేళ్ల ప్రాజెక్టుల నుంచి నీళ్లను వాడుకునే సదుపాయం ఉన్నది. అందుకు సంబంధించిన ప్రణాళికలు నావద్ద ఉన్నాయి. కచ్చితంగా చెబుతున్న. ఈ నియోజకవర్గంలో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించి తీరుత. అందులో ఎటువంటి సందేహం లేదు. సిరిసిల్లను సిరులకు నిలయంగా మార్చి చూపిస్త. టెక్స్‌టైల్ ఇండస్ట్రీకి కేరాఫ్‌గా చేస్త. పనిచేసే సత్తా ఉంది. ఇంకో విషయం నేను స్పష్టంగా చెబుతున్న. జిల్లాల పునర్విభజనలో భాగంగా సిరిసిల్లను సిద్దిపేటలో కలుపుతామనే పుకార్లు వస్తున్నాయి. ఇది నిజంకాదు. సిరిసిల్లలో చేనేత, బీడీ కార్మికులున్నరు. చేనేత కార్మికుల్లారా.. బిడ్డల్లారా మీరెవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దు. బంగారు తెలంగాణ చూసేందుకు బతికి ఉండాలని వేడుకుంటున్న. మీ అప్పుల విషయాన్ని సర్కారే చెల్లించేలా చూస్తం. బీడీ కార్మికుల సంక్షేమం కోసం ఒక్కో కార్మికురాలికి నెలకు ₹వెయ్యి భృతి ఇస్తం.

**- 2014 ఏప్రిల్ 26న సిరిసిల్లలో జరిగిన బహిరంగ సభలో కేసీఆర్**

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**చల్మెడకు భారీ మెజార్టీని అందించాలి**

**వేములవాడ బీఆర్ఎస్ నాయకులకు మంత్రి కేటీఆర్ పిలుపు**




సిరిసిల్లలో సిద్ధమైన సభా వేదిక

### మాటిచ్చి.. సిరుల సిరిసిల్లగా మార్చి..

# ప్రజా ఆశీర్వాదం కోసం

**నేడు కార్మికక్షేత్రంలో ప్రగతి ప్రదాత కేసీఆర్ సభ**



సోమవారం రాత్రి 10గంటల సమయంలో సిరిసిల్ల నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి కేటీఆర్

2014, 2018 ఎన్నికల సమయంలో చెప్పినట్టుగానే సీఎం కేసీఆర్, సిరిసిల్లను సిరుల ఖిల్లాగా మార్చారు. ఉద్యమ సమయం నుంచి నాటి ఎన్నికల వరకు ఇచ్చిన ప్రతి హామీని వంద శాతం అమలు చేయడమే కాదు, మంత్రి కేటీఆర్ కృషితో ప్రగతి ఫలాలను కండ్ల ముందు ఆవిష్కరించారు. నాటి సమైక్య పాలనలో ఆకలిచావులు, ఆత్మహత్యలతో ఉరిసిల్లగా పడిన ముద్రను తొలగించడమే కాదు, కుదేలైన వస్త్ర పరిశ్రమకు జీవం పోశారు. 'నేతన్నల్లారా మీరు ఆత్మహత్యలు చేసుకోవద్దు. బంగారు తెలంగాణ చూసేందుకు బతికుండాలి' అని ఆనాడు విజ్ఞప్తి చేసిన ఆయన, నేడు నేత కార్మికులకు భరోసా కల్పించారు. కరువుతో తండ్లాడిన మెట్టప్రాంతాన్ని కాళేశ్వర జలాలతో అభిషేకించారు. సిరిసిల్లను కొత్తగా జిల్లాగా ఏర్పాటు చేసి అభివృద్ధిని పరుగులు పెట్టించారు. ఇప్పుడు మరోసారి ప్రజల ఆశీర్వాదం కోసం వస్తున్నారు. మంగళవారం సిరిసిల్ల గడ్డపై నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొననుండగా, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ నేతృత్వంలో భారీ ఏర్పాట్లు చేశారు.

**- కరీంనగర్, అక్టోబర్ 16 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ రాజన్న సిరిసిల్ల (నమస్తే తెలంగాణ)**

- సిరిసిల్లను సిరులకు నిలయంగా మార్చి చూపిస్తానని ఆనాడే చెప్పిన అధినేత
- బంగారు తెలంగాణ చూసేందుకు బతికుండాలని నేతన్నలకు విజ్ఞప్తి
- స్వరాష్ట్రంలో సిరిశాలగా మార్చిన సీఎం
- ఇచ్చిన ప్రతి హామీ వంద శాతం అమలు
- కండ్ల ముందు ప్రగతి ఫలాలు
- వస్త్ర పరిశ్రమకు జీవం.. ఆగిన ఆత్మహత్యలు
- మెట్ట ప్రాంతాన్ని అభిషేకిస్తున్న కాళేశ్వరం జలాలు
- నేడు సిరిసిల్లకు కేసీఆర్ రాక
- ప్రజా ఆశీర్వద సభకు భారీ ఏర్పాట్లు
- పరిశీలించిన మంత్రి కేటీఆర్

.. IVలో

### *నాటి నేటి పరిస్థితులను పోల్చి చూడండి*

సిరిసిల్లలో నేత కార్మికుల ఆత్మహత్యలు ఆగినయి. అయితే ఇంకా వారికి చేయాల్సింది చాలా ఉన్నది. ప్రతి కార్మికుడుకి 15వేల నుంచి 25వేల వరకు సంపాదన సమకూరేలా చర్యలు తీసుకుంట. ఏండ్ల కొద్ది కరువుతో తండ్లాడిన సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలు సస్యశ్యామలం కాబోతున్నయి. ఇప్పటికే వేములవాడ నియోజకవర్గంలోని 40 వేల ఎకరాలకు ఎల్లంపల్లి ద్వారా గోదావరి జలాలు తీసుకొచ్చినం. త్వరలోనే మిడ్‌మానేరు ద్వారా ఎగువమానేరులోకి నీళ్లివ్వబోతున్నం. మానేరు వాగు ఇక 365 రోజులు పారుతుంది. స్వామి వారి ఆశీస్సులతో రాజన్న సిరిసిల్ల జిల్లాను ఏర్పాటు చేసుకున్నం. భవిష్యత్‌లోనూ మీరు ఊహించని విధంగా అభివృద్ధి జరుగుతది. నాటి సిరిసిల్ల, వేములవాడకు నేటి పరిస్థితులను ఒక్కసారి పోల్చి చూడండి. నేను చెప్పినవి అబద్ధాలైతే బీఆర్ఎస్ అభ్యర్థులకు డిపాజిట్ రానివ్వకండి. నేను చెప్పినవి నిజమే అయితే అత్యధిక మెజార్టీ ఇచ్చి గెలిపించండి.

**- 2018 నవంబర్ 20న సిరిసిల్లలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్**

## రామన్నకే జై

- అభివృద్ధివైపే ప్రజానీకం
- వెల్లువెత్తుతున్న అభిమానం
- మరోసారి భారీ మెజార్టీ అందిస్తామంటూ తీర్మానం

IVలో

## సిరిసిల్ల.. అభివృద్ధి ఖిల్లా

తొమ్మిదేండ్లలో ₹18,941కోట్లతో ప్రగతి

2లో